ప్రజాశక్తి

మంగళవారం 9 జులై 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రంగంలోకి మారుబేరం విక్రేతలు

- ఉచిత ఇసుకలో అక్రమ విక్రయాలకు ఆస్కారం
- అవసరం లేకున్నా కొనుగోలుకు ఆసక్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉచిత ఇసుక విక్రయాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. గుంటూరు జిల్లాలో ఐదు చోట్ల,పల్నాడుజిల్లాలో ఆరు చోట్ల నిల్వ ఉన్న స్టాక్ పాయింట్ల నుంచి అధికారులు విక్రయాలకు అనుమతి ఇచ్చారు. గుంటూరు జిల్లాలో 9.28 లక్షల టన్నులు, పల్నాడు జిల్లాలో 2.39 లక్షల టన్నుల పాత నిల్వలను విక్రయించేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. స్థానికంగా నిల్వలు అందుబాటులో ఉండటంతో రవాణా ఛార్జీలు తక్కువ అవుతాయని భావించి నిల్వ ఉన్న ప్రాంతాలకు ఎక్కువ మంది కొనుగోలు దారులు వస్తున్నారు. మొత్తంగా లోడింగ్, ఇసుక ధరతో కలిపి టన్ను రూ.250గా అధికారులు నిర్ణయించారు. కొనుగోలు దారుల్లో ఇళ్ల నిర్మాణంలో ఉన్న వారి కన్నా అవసరం లేకున్నా రిటైల్‌గా విక్రయించుకోవాలన్న ఆతృత కలిగిన వారే ఎక్కువగా ఉండటం విశేషం. కొంత మంది మారుబేరం చేసుకోవాలన్న తలంపుతో ఇసుక తీసుకు వెళ్తున్న వారు కూడా కన్పించారు. 20 టన్నుల ఇసుక కొనుగోలుకు ఆధార్ కార్డు ఇస్తే సరిపోతుండటంతో ఉచిత ఇసుకలో అక్రమ విక్రయాలకు కూడా బీజం పడింది. అవసరం లేకున్నా కొనుగోలుకు ఆసక్తి చూపడం వెనుక ఇసుకను ఎక్కడికక్కడ స్థానికంగా అదనపు ధరలకు రిటైల్ వ్యాపారానికి పూనుకోవచ్చునన్న భావనతో ఎక్కువ మంది స్టాక్ పాయింట్‌ల వద్ద కొనుగోలుకు ముందుకు వచ్చారు. అంతేగాక నిర్మాణ రంగంలో ఉన్న వారు తమకు ఎక్కువ అవసరం ఉన్నా రోజుకు 20 టన్నులకు మించి ఇవ్వరని తెలిసి మరికొంతమందిని వెంటబెట్టుకు వచ్చి వారి ద్వారా మరో 40 నుంచి 60 టన్నులతో భారీ వాహనాలతో ఒకే సారి తమ స్థావరాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. గత నాలుగున్నర ఏళ్లగా అధిక ధరలకు ఇసుక కొనలేక ఇబ్బంది పడ్డ నిర్మాణ రంగ ప్రముఖులు ఇప్పుడు తక్కువ ధరకు వస్తున్నందున్న ముందస్తు నిల్వలకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అయితే 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఇళ్లు, కట్టడాలు అవసరమైన వారికే దక్కేలా అమలు చేసిన కొన్ని ఆంక్షలు ఈ సారి తొలగించారని అందువల్ల ఇప్పుడు మారుబేరంపై ఆసక్తి పెరిగిదంటున్నారు. తద్వారా ఇది మరో మాఫియాకు ఆస్కారం కల్గకముందే తగిన చర్యలు తీసుకోవాలని కొంతమంది నిర్మాణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే డిజిటల్ పేమెంట్‌లతోనే తాము విక్రయంకు అనుమతి ఇచ్చినందున భవిష్యత్తులో ఎవరు అక్రమాలకు పాల్పడినా పట్టుకునే అవకాశం లేకపోలేదని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొదటి రోజు కొంత ఆలస్యంగానే విక్రయాలు ప్రారంభం అయ్యాయి. గుంటూరు జిల్లాలోని తాళ్లాయపాలెంలో అత్యధికంగా 3.91 లక్షల టన్నులు నిల్వలు ఉండగా అత్యల్పంగా గుండిమెడలో 20,958 టన్నులు నిల్వ ఉంది. అలాగే లింగాయపాలెంలో 2.98 లక్షల టన్నులు, మున్నంగిలో 1.81 లక్షల టన్నులు, కొల్లిపరలో 33,388 టన్నులు నిల్వ ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. అలాగేపల్నాడు జిల్లాలోని వైకుంఠపురంలో 64,467 టన్నులు, క్రోసూరు 49,171, కొత్తపల్లి 24,393, మాదిపాడు 75,878, వినుకొండ 15,402, కొండమోడులో 10,588 టన్నులు నిల్వలను అధికారులు విక్రయాలకు అనుమతి ఇచ్చారు.

స్టాక్ పాయింట్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

డ్వాక్రా సంఘాల ద్వారా ఇసుక అమ్మకాలు

కొల్లిపరలో స్టాక్‌పాయింట్‌ను పరిశీలించిన గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - కొల్లిపర

ఉచిత ఇసుక సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నూతన విధి విధానాల మేరకు ఇసుక లోడింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రతలు తీసుకోవాలని అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. మండల కేంద్రమైన కొల్లిపరని ఇసుక స్టాక్ పాయింట్‌ను తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్‌తో కలసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. స్టాక్ పాయింట్ వద్ద నిర్వహిస్తున్న రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. ఉచిత ఇసుక విధానంపై తీసుకోవాలసిన జాగ్రతలు గురించి మైనింగ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖాధికార్లతో చర్చించారు. ఇసుక స్టాక్ పాయింట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులతో టన్ను ఇసుకకు రూ.250 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక్కొకరికి రోజుకు 20 టన్నులు మాత్రమే సరఫరా చేయాలన్నారు. స్టాక్ పాయింట్‌లో ఏదైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 0863-2234301, మెయిల్ ఐడి:dismc2024@gmail.comకు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోలీస్‌లు ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. స్టాక్ పాయింట్ వద్ద సిసి కెమెరాల ఏర్పాటు

▶ 2లో

పల్నాడు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

స్కీమ్ వర్కర్లు, ఉద్యోగులపై వేధింపులు

- రాజీనామాలు చేయాలని కూటమి నాయకుల దూషణలు, ఒత్తిళ్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా మారని పరిస్థితి
- పల్నాడు జిల్లా కలెక్టర్‌కు సిపిఎం ఫిర్యాదు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ఇటీవల రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి పార్టీల నాయకులు స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. వేధింపులు మానుకోవాలని ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పరిస్థితిలో మార్పులేదని చెప్పారు. ఈ మేరకు సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్లో మీకోసం కార్యక్రమంలో పల్నాడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాజకీయ వేధింపులు, కక్షపూరిత రాజకీయాలు చేయబోమని సిఎం చంద్రబాబు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో టిడిపి,

▶ 2లో

హోటల్ కార్మికుని మృతిపై ధర్నా

రూ.3.5 లక్షల పరిహారానికి యాజమాన్యం అంగీకారం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక రాయల్ దావత్ హోటల్‌లో పనిచేస్తూ ఈనెల 1వ తేదీన బల్లపై నుండి జోజప్ప జారిపడి తీవ్ర గాయాలపాలైన కుక్కమళ్ల జోజప్ప (38) ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని మృతుని సోదరుడు సర్వేశ్వరరావు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జోజప్ప కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాయల్ దావత్ హోటల్ వద్ద మృతుని కుటుంబీకులు దళిత సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు బైటాయించాయి. జోజప్ప మృతితో అతని భార్యబిడ్డలు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారని, యాజమాన్యం ఆదుకోవాలని సిపిఎం నాయకులు జి.బాబువరప్రసాద్, వి.పూర్ణయ్య,

▶ 2లో

20న గుంటూరు కౌన్సిల్ భేటీ

- కేంద్ర మంత్రి చొరవతో ప్రాజెక్టుల పూర్తికి అవకాశం
- మేయర్ కావటి మనోహర్ నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈనెల 20న నిర్వహిస్తున్నట్టు మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 4 నెలలుగా ఎన్నికల కోడ్ కారణంతో సమావేశం జరగలేదన్నారు. ఎన్నికలు పూర్తయి కొత్త ఎంపీలు, ఎమ్మెల్యేలు గెలవడంతో వారిలో స్థానికంగా ఉండేవారిని గుంటూరు కౌన్సిల్‌లో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఎంపిక చేస్తారని తెలిపారు. ఇప్పటికే గుంటూరు కార్పొరేషన్‌లో ముగ్గురు ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నశీర్ అహ్మద్, బి.రామాంజనేయులు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నమోదయ్యారని తెలిపారు. ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఇక్కడే ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత గుంటూరు ఎంపిగా ఉన్న వ్యక్తి కేంద్ర మంత్రి అవడం గుంటూరు ప్రజల అదృష్టమని అన్నారు. చంద్రశేఖర్ హయాంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు పూర్తవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. తాము కూడా గతమూడేళ్లుగా ఈ ప్రాజెక్టులపై కసరత్తు చేసినా అవి కార్యరూపం దాల్చలేదన్నారు.

వల్లభనేని వంశీని అరెస్టు చేయాల్సిందే...

చంద్రబాబు సతీమణిని అకారణంగా దూషించిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేయాల్సిందేనని మేయర్ మనోహర్ నాయుడు అన్నారు. ఆయన అమెరికాలో ఉన్నా తప్పని సరిగా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. ఒక పేదవాణ్ణి అరెస్టు చేస్తే అతను

▶ 2లో

ఎమ్మెల్సీ జంగాకు దక్కని ఊరట

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎమ్మెల్సీగా తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్ చేస్తూ జంగా కృష్ణమూర్తి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జంగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిఫై చేయవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. జంగా కృష్ణమూర్తి పిటీషన్‌పై విచారణకు స్వీకరించి తదుపరి విచారణకు వాయిదా వేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. తనను అకారణంగా అనర్హత వేటు వేసి తన స్థానం ఖాళీ అయినట్టు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజు తీసుకున్న నిర్ణయాన్ని జంగాకృష్ణమూర్తి తప్పుపట్టారు. తన నుంచి తగిన వివరణ తీసుకోకుండా చైర్మన్ తనపై అనర్హత వేటు వేశారని జంగా ఆరోపించారు. అందువల్ల చైర్మన్ నిర్ణయాన్ని నిలిపివేయాలని హైకోర్టును ఆశ్రయించగా స్టే ఇవ్వకుండా కేవలం ఈ స్థానం భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వరాదని మాత్రమే ఉత్తర్వులుఇచ్చింది. అయితే వచ్చే ఏడాది మార్చి 29తో ఈస్థానం పదవీకాలం ముగుస్తుండటంతో ఎన్నికల నిర్వహణకు కూడా ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోకపోవచ్చునని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

స్కీమ్ వర్కర్లు, ఉద్యోగులపై వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

జనసేన నాయకులు అందుకు విరుద్ధంగా ప్రవరిస్తున్నారని చెప్పారు. తమ అనునయులకు ఉద్యోగాలు కట్టబెట్టేందుకు స్కీం వర్కర్లను, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వేధిస్తూ రాజీనామాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. రాజీనామా చేయకపోతే దూషించడం తోపాటు భౌతికంగా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడిలను అంగన్వాడి సెంటర్ నుంచి బయటకు లాగటం, అంగన్వాడీ సెంటర్లకు తాళాలు వేయడంతో పాటు ఆశ వర్కర్లపై ఆయా మండల వైద్యాధికారులకు ఫిర్యాదు చేసి తొలగించాలని వైద్యులను సైతం ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, వీటిపై జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాజకీయ వేధింపులు స్థానిక ఎమ్మెల్యేల సూచన మేరకే జరుగుతున్నాయన్న అనుమానం కలుగుతోందన్నారు. రాజకీయ వేధింపులు ఆపకపోతే స్కీమ్ వర్కర్లను, ప్రజా సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకా చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్ పాల్గొన్నారు.

హోటల్ కార్మికుని మృతిపై ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

షేక్ జానీబాష, సిపిఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, చిన్నకాకాని మాజీ సర్పంచ్ కె.నాగేశ్వరరావు, జనసేన నాయకులు ఎస్.సాంబశివరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కె.నాగేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు కె.కుమార్ డిమాండ్ చేశారు. రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. ధర్నాకు టిడిపి నాయకులు వి.మైనర్ బాబు, ఇ.పెద్దబ్బాయి, పి.సాంబశివరావు, కె.శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. ఆందోళనకారులతో హోటల్ యజమాని చర్చించారు. రూ.3.5 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించి అప్పుడే రూ.50 వేలు ఇచ్చారు. మిగతా రూ.3 లక్షలు ఈనెల 16వ తేదీన మృతుని పిల్లల పేరుమీద బ్యాంకులో వేస్తామని హామీనిచ్చారు. దీంతో ఆందోళన ముగిసింది.

డ్వాక్రా సంఘాల ద్వారా ఇసుక అమ్మకాలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఆదేశించారు. కొల్లిపర, మున్నంగిలో ఇసుక అందుబాటులో ఉందని, అమ్మకాలను డ్వాక్రా మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు. నగదు చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ఉంటాయని, ఇసుక కావాల్సిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తప్పనిసరిగా తెచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మైనింగ్ శాఖ ఉప సంచాలకులు చంద్రశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ విష్ణుప్రసాద్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ గంగాధరం పాల్గొన్నారు.

మోసాలు, బెదిరింపులపై ఎస్పీకి ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుండి ఎస్పీ మలిక గర్గ్ ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తామని మోసం చెసినట్లు, పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే వాళ్ళు డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు, భర్త విడాకులు ఇవ్వకుండా మరో పెళ్లి చేసుకున్నట్లు తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయని ఎస్పీ కార్యాలయం తెలిపింది.

నరసరావుపేట మండలం జొన్నలగడ్డకు చెందిన కాట్ల శిరీష 2019లో గుండె మార్పిడి ఆపరేషన్ చేయించుకున్నానని ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఫైలును నరసరావుపేట నిమ్మతోటకు చెందిన నరాల మంత్రికి ఇవ్వగా ఫైలు తిరిగి ఇవ్వకుండా సహాయ నిధి రాకుండా చేశాడని ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నరసరావుపేట పెద్ద చెరువుకు చెందిన లక్ష్మీ కోటమ్మ తన సహచర ఉద్యోగి అయిన స్వప్న ప్రియకు రూ.20 లక్షలు ఇచ్చానని, తిరిగి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు.

అచ్చంపేట మండలం, పెదపాలేనికి చెందిన అంబటి నరసింహారావు రైతుల దగ్గర రూ 1.42 కోట్లకు మిర్చి కొనుగోలు చేసి రూ.90 లక్షలు చెల్లించి, మిగిలిన రూ.52 లక్షలు ఇవ్వడం లేదని రైతులు ఫిర్యాదు చేశారు.

అద్దె ఇవ్వకుండా బెదిరింపులు

ఐదేళ్ల నుండి తన నివాసంలో అద్దెకు ఉంటున్న ప్రకాశం జిల్లా పెద్ద పెద్దారవీడు మండలం రామాపురం గ్రామానికి చెందిన బి.ప్రసాద్ నాయక్ 7 నెలల నుండి ఇల్లు ఖాళీ చేయకుండా ఇంటి అద్దె ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, ఇదేమని ప్రశ్నిస్తే దూషిస్తున్నాడని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైల్లో పెట్టిస్తానంటున్నాడని నరసరావుపేట పట్టణం రామిరెడ్డి పేట కు చెందిన ఇట్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదని వాపోయారు.

కారు డబ్బులివ్వకుండా దౌర్జన్యం

తన ఇంటి పక్కనే నివాసం ఉండే వైసీపీ నాయకుడు కాకుమాను సదాశివరెడ్డి రూ.7 లక్షల కారును కొనుగోలు చేశారని, కారు తన పేరిట రిజిస్టర్ చేయగానే లోన్ తీసుకొని డబ్బులు చెల్లిస్తానని చెప్పి కారు తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, ప్రశ్నిస్తే అనుచరులతో దాడి చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా అధికార పార్టీ ఒత్తిడితో కేసు నమోదు చేయలేదని ప్రస్తుతం ప్రభుత్వం మారిన నేపథ్యంలోనైనా న్యాయం చేయాలని పట్టణానికి చెందిన వడ్లమూడి నరసింహారావు ఫిర్యాదు చేశారు.

విదేశాల్లోని భార్యను రప్పించాలని వినతి

మస్కట్‌లో ఉంటున్న స్నేహితురాలు శిరీష మాటలు నమ్మి తన భార్య ఝాన్సీ కూడా మస్కట్ వెళ్లి ఉద్యోగం చేస్తానని చెప్పగా తన స్నేహితురాలు శిరీష సూచన మేరకు భీమవరానికి చెందిన ఏజెంటు చినబాబు ద్వారా మస్కట్ వెళ్లిందని ఆఫీస్ వర్క్ అని చెప్పి తీరా అక్కడికి వెళ్లాక తన భార్యతో పాచి పనులు చేయిస్తున్నారని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని తన భార్య వాపోయిందని తన భార్యతో పాటు తెలుగు మహిళలు మరో 10 మంది ఉన్నారని తన భార్య తిరిగి వెనక్కి రావాలంటే రూ.1.60 లక్షలు చెల్లించాలని ఏజెంట్ డిమాండ్ చేస్తున్నారని డబ్బులు చెల్లించకపోతే నీ భార్యను ఒమన్ షేక్ లకు అమ్మేస్తామని బెదిరిస్తున్నాడని నరసరావుపేట పట్టణం సమీపంలోని ఎల్.టి నగర్‌కు చెందిన గద్దె శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

భర్త కట్ట నరసింహారావు నిత్యం మద్యం సేవించి కొడుతున్నాడని, పెళ్లీడుకు వచ్చిన ఇద్దరూ ఆడ పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, వచ్చిన పెళ్లి సంబంధాలు సైతం చెడగొడుతున్నాడని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదని బాపట్ల జిల్లా నుంచి వలస వచ్చి నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భార్య సీనమ్మ ఫిర్యాదు చేశారు.

ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక విధానం

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలు చేశామని, గత ప్రభుత్వ హయాంలో ఇసుక అందక భవన నిర్మాణ యజమానులు కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గత ప్రభుత్వం తన అనుయాయులకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఇసుక విధానాన్ని జెపి కంపెనీకి కట్టబెట్టిందని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన కప్పం చెల్లించకుండా దోచేశారని అన్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ రంగం కుదిలై నిర్మాణ రంగాన్ని నమ్ముకున్న అనేక రకాల కార్మికులు పస్తుండే పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. సీనరేజీ లేకుండా లోడింగ్, రవాణా చార్జీలతో ఇసుకను పొందే అవకాశాన్ని చంద్రబాబు కల్పించారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం ద్వారా నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా తద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాన్ని ప్రభుత్వం తెచ్చిందన్నారు. దార్శనికునికి అధికారం ఇస్తే ఎలా ఉంటుందో పెన్షన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం ద్వారా రుజువైందన్నారు.

తాళ్లపల్లిలో ఇంటింటికీ సర్పంచ్ పర్యటన

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు గ్రామంలో సోమవరం ఇంటింటికీ తిరుగుతూ స్థానిక సమస్యల గురించి

తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటరామయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామాంజి నాయక్, గ్రామ పెద్దలు పి.సీతయ్య, సిహెచ్.గోవిందు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - వినుకొండ : నియోజకవర్గ రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక కారంపూడి రోడ్డులోని బృదావనం గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించారు. నియోజకవర్గ రోటరీ క్లబ్ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత్‌రెడ్డి, సెక్రటరీ నారాయణ, ట్రెజర్స్ ఎస్‌కె.మస్తాన్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ద్వారా సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఉంటుందని చెప్పారు. సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. అనంతరం అతిథులను క్లబ్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ 3150 జిల్లా గవర్నర్ కె శరత్ చౌదరి, ఎ.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, జి.గురునాథం, బి.కోటియాదవ్, బి.శ్రీనివాసరావు, గిరిబాబు పాల్గొన్నారు.

తెలంగాణ సిఎంకు ఘనస్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలంగాణ సిఎం ఎ.రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా అధికారులు సోమవారం సాయంత్రం మంగళగిరి వద్ద ఘన స్వాగతం పలికారు. మంగళగిరి సికె కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన వారికి జిల్లా ఎస్‌పి తుషార్ దూడి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ తదితరులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల, వివిధ రాజకీయపార్టీలకు చెందిన ప్రముఖులు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హాజరు అయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసినసేవలను కొనియాడారు. **(ప్రధానవార్త మెయిన్ ఎడిషన్‌లో)**

గుండెపోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గుండెపోటుకు గురై యువ భవన నిర్మాణ కార్మికుడు సందెపోగు సతీష్ (32) మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి జరిగింది. పట్టణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన సతీష్ పెయింటింగ్ మేస్త్రిగా పనిచేస్తుంటాడు. ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురవడంతో వెంటనే కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సతీష్ భౌతికకాయాన్ని భవన నిర్మాణ కార్మికులు సోమవారం సందర్శించి నివాళులులర్పించారు. సతీష్‌కు తల్లీతండ్రి, భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సతీష్ అంత్యక్రియల్లో పెయింటింగ్ మేస్త్రి షేక్ సైదులు, కార్మికులు మల్లయ్య, బద్రి, కుమార్, సాగర్, జయపాల్ పాల్గొన్నారు.

20న గుంటూరు కౌన్సిల్ భేటి

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ పిటీషన్ వేసుకునేందుకు కూడా డబ్బులుండవని, కానీ వంశీలాంటి వారిని ఉపేక్షించరాదని అన్నారు. మహిళలను ఎవరు దూషించినా తప్పేనని అన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి జరిగిన తరువాత మాజీ ముఖ్యమంత్రి జగన్ నిందితులను మందలించారని తెలిపారు. కార్యాలయంపై దాడి చేసిన వారికి పెద్ద పదవులు కట్టబెడితే ఎక్కడ మందలించారని ప్రశ్నించగా సమాధానం దాటవేశారని అన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసిన నిందితుల్లో పలువురు కార్పొరేటర్లు కూడా ఉన్నారని విలేకరులు ప్రశ్నించగా కొంతమంది ధర్నా చేద్దామని వెళ్లారని, అయితే ఆకస్మికంగా అది దాడికి దారితీసిందని మేయర్ చెప్పారు. అరెస్టయిన కార్పొరేటర్లను కూడా మీరు పరామర్శించారు కదా అంటే వారికి సంబంధం లేదని తెలిసి వారికి సంఘీభావం తెలిపానని అన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి చేయడం కూడా తప్పేనన్నారు.

డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ : డయేరియాపై మండలంలోని కొత్తపాలెం పంచాయతీ వద్ద సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభాకర్‌రావు అధ్యక్షత వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రమేష్, ఐటిసి జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రదీప్, యోసేపు, హెచ్‌ఎం శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రజల నుంచి ఎస్‌పి విజ్ఞాపనల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)లో భాగంగా సోమవారం జిల్లా ఎస్‌పి తుషార్ దూడి ప్రజలనుంచి విజ్ఞాపనలను స్వీకరించారు. ఫిర్యాదు దారుల నుండి వచ్చిన విజ్ఞాపనలను చట్టపరిధిలో విచారించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని ఎస్‌పి తుషార్ దూడి తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు వారి వారి సమస్య లను ఎస్‌పి వివరించారు. సమస్యలను ఆలకంచి అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరిం చాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులలో చీటింగ్ కేసులు, అధిక కట్నం కోసం అత్త ఇంటి వారి వేధింపులు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు సంబంధించిన ఫిర్యాదులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎక్కువగా వచ్చాయన్నారు. చట్ట ప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చిన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్‌పిలు జి వి రమణమూర్తి, ట్రాఫిక్ డి ఎస్ పి వి వి నాయుడు, క్రైమ్ డి ఎస్ పి శివాజీ రాజు, యస్ టి యస్ సి డి ఎస్ పి మల్లిఖార్జున రావు స్పెషల్ బ్రాంచ్ సి ఐ వెంకట రావు పాల్గొన్నారు.

వృద్ధురాలి సమస్యలను వింటున్నఎస్‌పి తుషార్ దూడి

బహిరంగ ప్రకటన

గుంటూరు సిటి, కాకుమాను వారి తోట, 1/1 వ లైను కాపురస్తులైన తిరువీధి వీరాంజనేయ వరప్రసాద్, S/o కొండయ్య తెలియజేయునది. నా తాలుకు అనగా 10-10-1991, ద.నెం.5997/1992 దాఖలా నేను, నా తండ్రి గారైన తిరువీధి కొండయ్య మరియు నా సోదరులు తిరువీధి చెన్నకేశవులు, తిరువీధి వీరాంజనేయులు మరియు తిరువీధి ఆంజనేయ ప్రసాద్ భాగ పంపిణి దస్తావేజు రిజిష్టర్ సమయములో 5 కాపీలుగా రిజిష్టరు జరిపియున్నారు. నా తండ్రి గారైన తిరువీధి కొండయ్య గారి పేరుతో గల ఒరిజినల్ పార్టీషన్ దస్తావేజు లాలాపేటలోని మూర్తి ప్యాషన్స్ వద్ద పోయినది. కావున సదరు పార్టీషన్ దస్తావేజు 5997/1992 ఎవరికైనా దొరికిన మెడల ఈ దిగువ చిరునామాకు తెలియ జేయగలరు.

తిరువీధి వీరాంజనేయ వరప్రసాద్ S/o కొండయ్య,
డోర్ నెం. 7-11-46. కాకుమాను వారి తోట,
1/1 వ లైను, డొంకరోడ్డు గుంటూరు.
సెల్ నెం. 9395580999

ప్రకటనజి
మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్, నరసరావుపేట
O.S.No.151 /2023 in I.A. No. 664/ 2023.
బిట్వీన్
తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ..... వాది
మరియు
బండ్లమూడి అనంత రవితేజ మరియు ఇతరులు ..... ప్రతివాదులు
To
ప్రతివాది నెం 1. బండ్లమూడి అనంత రవితేజ, తండ్రి లేటు రాఘవరావు, వయసు 32 సం॥, వ్యాపారం నివాసం c/o నాగి రెడ్డి, opp. వేములపటి వెంకీరెడ్డి, లింగంగుంట్ల అగ్రహారం, నరసరావుపేట టౌన్ అండ్ మండలం, పల్నాడు జిల్లా.
ప్రతివాది నెం 2. బండ్లమూడి షణ్ముఖ శశిధర్, తండ్రి లేటు రాఘవరావు, వయసు 28 సం॥, వ్యాపారం నివాసం c/o నాగి రెడ్డి, opp. వేములపటి వెంకీరెడ్డి, లింగంగుంట్ల అగ్రహారం, నరసరావుపేట టౌన్ అండ్ మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావా లో వాది దావా షెడ్యూల్ దాఖలా ఆస్తి O.S.No. 151/2023 లో పర్మినెంట్ ఇన్జెన్షన్ మరియు I.A.No. 664/2023 లో టెంపరరీ ఇంజెన్షన్ చేయమని కోరుతూ పై నెంబర్ దావా దాఖలు చేయగా శ్రీ కోర్ట్ వారు అనేక పర్యాయం లు మీకు దావా నోటీసులు మరియు దావా I.A నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూరకంగా తీసుకోనందున శ్రీ కోర్ట్ వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా నోటీసులు మీకు జారిచేయమని ఆర్డర్ ఇచ్చివున్నారు. కావున 30-07-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకో గలరు, లేనియెడల పైదావాను మీ పరోక్షంగా తీర్మానింప బడును.
వాయిదా తేది: 30-07-2024
సమయం: ఉదయం 10.30 గంటలకు.
శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులతో

రాపోలు శ్రీనివాసరరావు,
కొణతం శివ కోటేశ్వరరావు
అడ్వకేట్స్,
నరసరావుపేట టౌన్, పల్నాడు జిల్లా
ఫోన్ 8555088583, 9705055366

ప్రకటన:
మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు
ఐ.ఎ. నెం.50 /2022 మరియు ఐ.ఎ. నెం. 61/2018 ఇన్ ఓ.యస్ నెం. 225/2015
బిట్వీన్:
దింది మల్లేశ్వరి మరియు అనదర్ ....పిటిషనర్/వాది
మరియు
జొన్నా వెంకటేశ్వరరావు మరియు అదర్సు ..... రెస్పాండెండ్స్/ప్రతివాదులు
టు,
ఆర్.5. జొన్నా సతీష్, తండ్రి జొన్నా శ్రీనివాసరావు (లేటు),
ఆర్.6. జొన్నా సాయి లలిత, తండ్రి జొన్నా శ్రీనివాసరావు (లేటు)
ఆర్. 7. చెరుకూరి రేఖా, తండ్రి జొన్నా శ్రీనివాసరావు (లేటు)
పై అందరి నివాసము. డోర్ నెం. 12-618, సి.పి.యమ్ ఆఫీస్ ఎదురు, సుందరయ్య నగర్, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన జొన్నా శ్రీనివాసరావు 2వ ప్రతివాది అయివున్నారు. సదరు ప్రతివాది మరణించినదున వారి వారసులపై నోటీసులకు వున్నది. సదరు నోటీసులను మీకు ఎన్ని పర్యాయములు పంపినను అదే అడ్రసు నందు వుంటు ఉద్దేశ్య పూర్వకముగా నోటీసులు తీసుకొననందున శ్రీ కోర్టువారు పత్రికా ప్రకటన ద్వారా నోటీస్ కు ది. 25-07-2024న వాయిదావేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30ని॥లకు మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారాగాని పై తెలిపిన కోర్టు నందు హాజరు కావలెను. లేనియెడల నీ పై పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉ త్తర్వులను అనుసరించి)

ఇట్లు
కె.వి.దుర్గా ప్రసాదరావు
అడ్వకేట్, మంగళగిరి.
సెల్ నెం. 9440383427.

రోడ్డు ప్రమాదంలో పర్యాటకశాఖ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - మాచర్ల : మాచర్ల మండలం, ఎకోనామ్‌పేట వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎత్తిపోతల పర్యాటకశాఖలో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగి రామారావు(45) మృతి చెందాడు. నాగార్జునసాగర్ విజయపురి సౌత్‌లో నివాసం ఉండే రామారావు ఎత్తిపోతల పర్యాటక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో విధులు ముగించుకోని ఇంటికి మోటారు సైకిలుపై వెళుతుండగా ఎకోనామ్‌పేట సమీపంలో సాగర్ వైపు నుండి మాచర్ల వైపుకు వస్తున్న వాహనం ఢీకోనటంతో రామారావు ఘటన స్థలంలో మృతి చెందాడు. ఎదురుగా వస్తున్న బండి మీద ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలైనాయి. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

NATIONAL INSTITUTE FOR ENTREPRENEURSHIP AND SMALL BUSINESS DEVELOPMENT
(Ministry of Skill Development and Entrepreneurship)

Entrepreneurship Development Program

Qualification: Unemployed/ Drop out/ Women/ Ex - Service men/ SHGs of age group 18 to 50

Selection date for beneficiaries: Wednesday -10th July, 2024

Place - Cyber Computer Educational Acedamy, 1st Lane, Vidya Nagar, Guntur, Andhra Pradesh. Contact 99850 20728

LIMITED SEATS - 60

Sponsored by: Ministry of Skill Development and Entrepreneurship
Skill acquisition and knowledge awareness for livelihood promotion (SANKALP)
For more information contact us: National Institute for Entrepreneurship and Small Business Development (NIESBUD) A-23, Sector-62, Institutional Area Noida Gautam Buddha Nagar Uttar Pradesh India 2013
Course Director: **Arun bhadur chand**. Mob No. **7017051272**,
Email - **arunchand@niesbud.gov.in** Website: **www.niesbud.nic.in**

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 29,187
మిర్చి ఎగుమతి	: 26,159
మిర్చి నిల్వ	: 14,317

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 16,500
నెం.5	11,000 - 14,200
273	11,000 - 12,000
341	9,000 - 16,500
4884	12,000 - 12,000
సూపర్ 10	13,500 - 13,500
నాన్ ఎసి స్పెషల్ వెరైటీ	
తేజ	7,500 - 19,000
బడిగి	9,000 - 18,000
దేవనూరు డీలక్స్	10,000 - 13,500
తాలుకాయలు	5,000 - 13,000
ఎసి కామన్ వెరైటీ	
334	8,000 -13,500
నెం.5	9,000 - 10,000
273	13,000 - 13,000
341	8,500 - 16,500
4884	13,500 -16,000
ఎసి స్పెషల్ వెరైటీ	
తేజ	9,500 - 18,000
బడిగి	9,000 - 13,000
దేవనూరు డీలక్స్	9,000 - 18,000
తాలుకాయలు	5,000 - 12,000

ప్రకటన
మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA No. 979/2022 in IA No : 305/2018 in I.P. No. 2/2014
బిట్వీన్ :
వంగా సరోజిని ..... పిటిషనర్
మరియు
పర్వతం మహాలక్ష్మి మరియు ఇతరులు...రెస్పాండెంట్స్
R16 - శ్రీ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెని రి.బై. ప్రొప్రయిటర్ బొల్లా సుబ్బారెడ్డి మెయిన్‌రోడ్డు, మంగళగిరి టౌన్ & మండలం, గుంటూరు జిల్లా.

పై I.A. నంబరు 979/2022ను I.A. No. 305/2018 మరియు I.A. No. 306/2018లను రెస్టోర్ చేయవలసినదిగా కోరుచూ పిటిషనర్ పిటీషన్ను దాఖలు చేసుకొని ఉన్నారు. సదరు పై పిటీషన్లో మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.09-08- 2024న మీ నోటీసు కొరకు వాయిదా వేసియున్నారు. కావున పై తేదీన పై పిటీషన్లో కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30ని.లకు మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గాని హాజరై పై పిటిషన్లో మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల సదరు పిటీషన్ ను మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 09-08-2024
(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
వంగర కిషోర్,
అడ్వకేట్, మంగళగిరి
సెల్ నెం : 9963993838

Court Notice
IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
E.A.No.16/2024 in E.A.No.185/2019 in E.P.No.252/2017 in O.S.No: 487/2015
Between:
1)Manne Rama Sankara Rao (Died),
2)Manne Baleswari
..... Petitioner/Proposed D.H.R
AND
Bolla Samba Siva Rao
......Respondent/J.D.R.
To,
Bolla Samba Siva Rao, S/o.Late Adhiah, Door No.1-180, Main Road, Sivareddy Palem Village, Pedakakani Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.పి.లోని ఇ.ఎ.లో జె.డి.ఆర్. అయిన మీకు పై కోర్టు వారు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:31-07-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొన వలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:31-07-2024

చెరుకూరి వెంకట శ్రీనివాస రావు,
పిటీషనర్/ప్రపోజ్డ్ డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్,
గుంటూరు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.DIST. JUDGE::GUNTUR
I.A NO:2851/2023 IN O.S.NO:270 /2016
Between:
Jonnala Vani & Others
...... Petitioners/Plaintiffs
AND
Gade Bharathamma & Others
..... Respondents/Defendants
To,
R-1/D-1: Gade Bharathamma, W/o. Late Subba Reddy, R/o. Kaza Village, Mangalagiri Town and Mandal, Guntur Dist.,

పై నెంబరు దావాలోని ఫైనల్ డిక్రీ I.A No:2851/2023 లో 1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియ పరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-07-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-07-2024

వింత రవి సంజీవ రెడ్డి,
వింత చంద్రశేఖర రెడ్డి,
పిటీషనర్లు/ వాదులు తరపు అడ్వకేట్స్,
గుంటూరు. సెల్: 7013267626

Notice
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: TENALI
H.M.O.P.No: 104/2024
Between:
Saginaboina@Gunduboina Sruthi Priya
.... Petitioner
And
Gunduboina Thirupathi Rao
..... Respondent
To,
Gunduboina Thirupathi Rao, S/o.Subramanyam, R/o.Door No.17-5-5, Islampet, Tenali, Guntur Dist.

పై నెంబరు పిటీషనులోని పిటీషనరు,తనకు రెస్పాండెంటుతో జరిగిన వివాహమును రద్దు పరిచి విడాకులు ఇప్పించమని కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది: 24-07-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:24-07-2024

వేముల మల్లిఖార్జున రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
శ్యామలా నగర్ 2వలైను,
గుంటూరు. సెల్:9849006485

నోటీసు
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్ట్, నరసరావుపేట
I.A No. 592/2023 IN O.S No. 168/2004
1) అయినవోలు నరసింహారావు మరియు ఇతరులు ... పిటీషనర్లు / వాదులు
1) చందనం సాంబశివరావు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
To
(R2) చందనం సంగమేశ్వర వెంకటేశ మల్లేశ్వర ప్రసాద్ (తండ్రి) లేట్ సాంబశివరావు,
(R3) చందనం దేవిప్రియ (తండ్రి) లేట్ సాంబశివరావు,
(R4) చందనం సాంబ్రాజ్యం, (భర్త) లేట్ సాంబశివరావు,
నివాసము : డోర్ నెం. 14-1-24, వినుకొండ రోడ్, రైల్వే గేటు దగ్గర, లాల్ బహదూర్ వెజిటబుల్ మార్కెట్ ఎదురు, నరసరావుపేట, పల్నాడు జిల్లా,

పై నెంబర్ I.A No. 592/2023 లో, మీకు నోటీసులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్ట్ వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 30-07-2024వ తేదికి వాయిదా అయివున్నది. కావున ది. 30-07-2024వ తేదిన, ఉదయం గం 10.30 నిమిషములకు శ్రీ కోర్ట్ వారి యెదుట, స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలసి యున్నది. లేనియెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానించబడునని, ఇందుమూలముగా మీకు తెలియ జేయడమయినది.
వాయిదా తేది : 30-07-2024

శ్రీ డి.వి.డి.నాగేశ్వరరావు,
పిటీషనర్లు తరపు న్యాయవాది
సెల్ నెం.9849122871.

కేంద్రీయ విద్యాలయంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయంలో హైదరాబాదు రీజినల్ లెవల్ అండర్-14, అండర్-17 బాలుర వాలీబాల్ పోటీలు సోమవారం నుండి నిర్వహిస్తున్నారు. పోటీలను కేంద్రియ విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీష్ గుప్తా ప్రారంభించారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని నాలుగు క్లస్టర్ల నుంచి అండర్-14 విభాగంలో 8 జట్లు, అండర్-17 విభాగంలో 8 జట్లు పాల్గొన్నాయి. మొదటి రోజు లీగ్ పోటీలు జరిగాయి. మంగళవారం క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి, సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ బి.కిరణ్‌రెడ్డి తెలిపారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున వ్యవసాయ అధికారులు

రూ.13 లక్షలు ఎరువులు, పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలో దుకాణాలను సత్తెనపల్లి సబ్‌డివిజన్ ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్‌రెడ్డి తనిఖీ చేశారు. శివ శంకర ఫెర్టిలైజర్స్‌లో రికార్డులను పరిశీలించారు. ప్రిన్సపల్ ధ్రువపత్రం లేని 72 వేలు విలువ కలిగిన 30.5 లీటర్ల పురుగు మందులను ఫారం '0' లో నమోదు కాని రూ.12.78 లక్షలు విలువైన 78.06 మెట్రిక్ టన్నులు ఎరువుల. విక్రయాలను నిలిపేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ప్రతిరోజూ స్టాక్ బోర్డులో ఎరువులు, పురుగు మందులు నిల్వ వివరాలు రాయాలని స్పష్టం చేశారు.

నేడు రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-మాచర్ల

రోటరిక్లబ్ 37వ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మంగళవారం జరగనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్‌వలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరిక్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్ష, కార్యదర్శులుగా కొండవీటి కృష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, కోశాధికారిగా అన్నపురెడ్డి లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా ఎస్.కల్పనాదేవి, సహాయకార్యదర్శిగా తుమ్మల రాధ, మరో 20 మంది బోర్డు ఆఫ్ డైరక్టర్లు ప్రమాణస్వీకారం చేయున్నారని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి 7 గంటలకు కెసిపి ఆడిటోరియం (పాత కిడ్స్ స్కూల్ ప్రాంగణం)లో జరగనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసుపత్రి సేవల జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ బండారు వెంకట రంగారావు, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ కె.శరత్ చౌదరి, రోటరి అసిస్టెంట్ గవర్నర్ ఎం.సుమిత్ర కుమార్, ప్రత్యేక అతిథులుగా తాళ్లా రాజశేఖర్‌రెడ్డి, కెసిపి యూనిట్ హెడ్ వి.వెంకటరమణ, డాక్టర్ కొండవీటి రామకోటయ్య హాజరవుతారని తెలిపారు.

మీకోసం అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించబోం

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 96 ఫిర్యాదులు - సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' (గ్రీవెన్స్) కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించొద్దని, అర్జీలపై త్వరితగతిన విచారణ జరిప పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీకోసంలో ప్రజల నుండి వచ్చిన 96 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. తన పరిధిలోని వాటిని తక్షణమే ఆయన పరిష్కరించగా వీడియో సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. ప్రస్తుత అర్జీలను గడువులోగా, పెండింగ్‌లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది శ్రద్ధ, అంకిత భావంతో పనిచేసి జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రాథమిక రంగాలు, ఇంజినీరింగ్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కలతో ఇబ్బందులు

వీధి కుక్కలు రోడ్డుపై సంచరిస్తూ పరిసరాలు పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయని, పాదచారులు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి కరుస్తున్నాయని, కుక్కల వల్ల కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నరసరావుపేట పట్టణం పెద్ద చెరువు 8వ లైనుకు చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. దీనిపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. చిన్న పిల్లలను సైతం కుక్కలు కరుస్తున్నాయని, ఒక ఇంట్లోని వ్యర్థాలను మరో ఇంట్లోకి కుక్కలు లాక్కెళ్లి వేస్తుండడంతో గొడవలు వస్తున్నాయని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారిలో కె.రాధిక, ఎన్.రాజేశ్వరి, సుమలత, కిరణ్మయి, నాగలక్ష్మి తదితరులున్నారు.

22ఎ నుండి భూమిని తొలగించండి

35 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన 5.15 ఎకరాల భూమి రెండేళ్ల క్రితం 22ఎ కింద నమోదైందని, అప్పటి నుండి తహశీల్దార్ కార్యాలయం తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని మాచర్ల మండలం కొప్పునూరుకు చెందిన కాసు వెంకట నారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే సాంకేతిక లోపం వల్ల జరిగిందంటున్నారని, ఈ కారణంగా తన భూమిపై వ్యవసాయ రుణాలు తీసుకోవడానికి వీలు కావడం లేదని తెలిపారు. తన భూమిని 22ఎ కింద తొలగించాలని కోరారు.

నూరు శాతం వైకల్య పింఛను ఇవ్వండి

పుట్టుకతోనే పోలియో వల్ల రెండు కాళ్లు చచ్చుబడిపోయి మంచానికే పరిమితం అయ్యానని, ప్రస్తుతం పెరిగిన నిత్యావసరల సరుకులతో పింఛను డబ్బులు సరిపోవటం లేదని 100 శాతం వికలాంగురాలిగా పరిగణించి రూ.10 వేలు పింఛనివ్వాలని పిడుగురాళ్ల మండలం పిన్నెల్లికి చెందిన చాంద్‌గారి మస్తాన్‌బి వేడుకున్నారు.

సదరన్ సర్టిఫికెట్, పింఛను ఇప్పించండి

పుట్టుకతోనే చెవుడు, మూగ అయిన తన కుమారునికి సదరన్ సర్టిఫికెట్‌తోపాటు పింఛను మంజూరు చేయించాలని బెల్లంకొండకు చెందిన సుభాని విన్నవించారు. 2022లో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో సదరన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఒక వైద్యుడు రూ.5 వేలు లంచం తీసుకుని కూడా ధ్రువపత్రం ఇవ్వలేదని చెప్పారు. తన కుమారునికి ధ్రువపత్రం మాత్రం మంజూరు కావడం లేదని చెప్పారు.

నూతన కలెక్టర్‌కు ఎమ్మెల్యే సత్కారం



కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టర్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన పి.అరుణ్‌బాబును నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో కలిసి సత్కరించారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. గత పాలకులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. ఆయనవెంట నాయకులు వి.సింహాద్రి యాదవ్, డి.చిన్నపరెడ్డి, జి.శేఖర్ ఉన్నారు.

స్వచ్ఛ నరసరావుపేట కలను సాకారం చేద్దాం

స్వచ్ఛ నరసరావుపేట సాకరమే లక్ష్యంగా అడుగులు వేయాలని అధికారులతో ఎమ్మెల్యే అరవిందబాబు చెప్పారు. నరసరావుపేట పట్టణంలోని పలు వార్డులో అధికారులతో కలిసి ఆయన సోమవారం పర్యటించారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున వార్డుల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిషనర్‌కు సూచించారు.

కెఎన్‌పిఎస్ ధర్నాలో సంఘీభావంగా మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ఎన్నికల అనంతరం దాడులను అరికట్టాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం హింస, దౌర్జన్యాలపై మౌనం విడాలని, పల్లెల్లో శాంతిభద్రతలు కాపాడాలని, ఇప్పటికే దాడులకు గురైన బాధితులకు రక్షణ కల్పించాలని కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కెఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దళితులు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ దాడుల పరంపర రాష్ట్ర వ్యాప్తంగానూ విస్తరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి దాడులను అరికట్టకపోతే ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని చెప్పారు. ధర్నాకు సంఘీభావంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాల సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గమైన పాలన చేసిన నేపథ్యంలో ఆ పార్టీని ప్రజలు అధికారం నుండి తొలగించారని, ప్రస్తుతం గ్రామస్థాయిలో టిడిపి నాయకులు కూడా అదే తరహా వేధింపులకు పాల్పడుతోందని, ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వ గతే పడుతుందని మండిపడ్డారు.

పొలాలకెళ్లే డొంక దార్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులోని పొలం వెళ్లే రహదారులకు సర్పంచ్ గుడిపూడి రాజు ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గం ఇరువైపులా కంచె పెరిగి రాకపోకలకు తీవ్ర ఆటకంగా మారడం, గత ప్రభుత్వం పట్టించుకోపోవడంతో గతంలో రైతులే చందాలు వేసుకుని తాత్కాలిక మరమ్మతులు చేయించుకున్నారు. తాజాగా ప్రభుత్వ నిధులతో పనులు చేయిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న కంచెను తొలగించడం, చిన్న చిన్న గుంతలు పూడ్చడం వంటివి చేస్తున్నారు. పెదకూరపాడు నుండి కన్నెగండ్ల వెళ్లే డొంక ఇరువైపులా కంపను తొలగించారు. ఎత్తు పల్లాలను సరి చేశారు. ఎస్ మైనర్ రహదారిలో ఉన్న రేగు కంపను తీసివేశారు. మైనరు మీదుగా హుస్సేన్ నగరం వెళ్లే డొంక రోడ్డును బాగు చేశారు. పెదకూరపాడు రైల్వేస్టేషన్ నుండి పంచాయతీరాజ్ ఆఫీస్ రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేశారు. అమరావతి రోడ్డు నుండి మేజర్ మీదుగా లింకు రోడ్డు వరకు కంప తొలగింపులు, మరమ్మతులు చేశారు. పుట్ట చెట్టు రోడ్డు ఇరువైపులా మూసుకుపోయిన చెట్లను తీసివేశారు. వ్యవసాయ సీజన్ తొలినాళ్లలోనే పనులు చేపట్టడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ మరికొన్ని రోడ్లు కూడా మరమ్మతులు చేయాల్సి ఉందని, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ రాజు

తెనాలి నుండి బెంగుళూరుకు డైలీ సర్వీస్

ఆరు కొత్త బస్సులను ప్రారంభించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ - డిపో అత్యవసర మరమ్మతులకు రూ. 30 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆర్టిసి ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన భద్రతతో పాటు ఆర్టీసీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి బస్సు డిపోలో సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 కొత్త బస్సులను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం తెనాలి నుంచి బెంగుళూరుకు రెండు లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. తెనాలి-విజయవాడ 4 నాన్ స్టాప్ సర్వీసులను ప్రారంభించిన్నట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో తాను స్పీకర్ గా ఉన్నప్పుడు తెనాలి నుంచి బెంగళూరుకు బస్సు సర్వీసు నడిచేదన్నారు. 8 ఏళ్ల తర్వాత తిరిగి బెంగళూరుకు రెండు నూతన బస్సులను పునఃప్రారంభించుకోవడం ముదావహమన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి తప్ప అవినీతికి తావులేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు. మరో నెల వ్యవధిలో బెంగళూరుకు ప్రత్యేక ఎసి బస్సును సమకూర్చే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. తెనాలి నుంచి విజయవాడకు వెళ్లే రోడ్డుమార్గంలో గుంతలను పూడ్చడానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే మరో రూ.30 లక్షలు అదనపు నిధులను అత్యవర మరమ్మతులకు కేటాయిస్తామని తెలిపారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించకుండా స్నేహభావంతో మెలగాలని సిబ్బందికి సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో నెల్లూరు డివిజన్ పరిధిలో తెనాలి డిపో అగ్రస్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలన్నారు. రవాణాశాఖ ద్వారా ప్రారంభించిన 6 సర్వీసుల్లో మూడు ప్రభుత్వ, 3 హయ్యర్ బస్సులు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటలకు తెనాలిలో బయలుదేరిన బస్సు మరుసటిరోజు ఉదయం 5గంటలకు బెంగళూరు చేరుకుంటుందని, బెంగళూరులో సాయంత్రం 5కు ప్రారంభమై ఉదయం 5కు తెనాలి చేరుకుంటుందని డిపిటిఒ రవి కాంత్ తెలిపారు. తెనాలి ఆర్టీసీ 50 ఏళ్ల చరిత్రలో 6 బస్సులను ఒకేరోజు ప్రారంభించిన ఘనత మంత్రి నాదెండ్ల మనోహర్ కే దక్కుతుందని తెనాలి డిపో మేనేజర్ ఎ రాజశేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న, ఆర్టిఒ కె ప్రసాద్, ఎంవిఐ టి రాఘవరావు, డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ఐజె ప్రసాద్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ ఎస్ శ్రీనివాసరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులతో పాటు ఆర్టిసి వర్క్ షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

పని ప్రదేశాల్లో ఆంతరంగిక ఫిర్యాదుల కమిటీలు : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలపై లైంగికహింస, వేధింపులు (నివారణ నిషేదం దిద్దుబాటు) చట్టం 2013పై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం కలెక్టరేట్లో ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఫిర్యాదుల కమిటీ, ఆంతరంగిక ఫిర్యాదుల కమిటీల ఉద్దేశ్యము, కమిటీ సభ్యుల నియామకము, పనిప్రదేశం అంటే ఏమిటి, అంతరంగిక ఫిర్యాదుల కమిటీ విచారణ విధివిధానాలు, కమిటి కాలపరిమితి, ఏదైనా ఫిర్యాదు నమోదైతే ఎంక్వయిరీ, విధించు శిక్షలు, బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు లభిస్తాయి వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఫిర్యాదుల కమిటీ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, తమ ఆఫీసులలో మహిళలకు సురక్షిత పని వాతావరణం కల్పించేటట్లు వ్యవహరించాలని ఆదేశించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో ఐసిసి, ఎల్సిసి ఏర్పాటు చేసి, సక్రమమమైన రీతిలో ఫిర్యాదులు పంపించాలని ఆదేశించినారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఉమాదేవి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు పనిచేసే అన్ని ఆఫీసులు, హాస్పిటల్స్, షాపింగ్ కాంప్లెక్సులు, అసంఘటిత కార్మికులు పనిచేసే ప్రదేశాలలో అంతరంగిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ శిక్షణలో ఓఎస్సి లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి పిపిటి ద్వారా చట్టంలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు

విజ్ఞాన్స్ వర్సిటీలో 3 రోజులు టిసిఎస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న టీసీఎస్-ఎన్క్యూటీ (నేషనల్ క్వాలిఫైడ్ టెస్ట్) ఇంటర్వ్యూలను సోమవారం టీసీఎస్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీసీఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో బీటెక్ పూర్తి చేసి ఎన్క్యూటీ (నేషనల్ క్వాలిఫైడ్ టెస్ట్) ద్వారా ఎంపిక చేయబడిన విద్యార్థులకు విజ్ఞాన్స్ వర్సిటీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగాడ్రైవ్కు ఉమ్మడి గుంటూరు, కృష్ణా, వైజాగ్ ప్రాంతాల్లోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 3000 మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన విద్యార్థులకు టీసీఎస్-నింజా రూ.3.39 లక్షలు, టీసీఎస్-డిజిటల్ రూ.7 లక్షలు, టీసీఎస్ ప్రైమ్ రూ.9 లక్షల వార్షిక వేతనం ఇవ్వనున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ కంపెనీ ప్రతినిధులు, విజ్ఞాన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ వద్ద కార్మికుల నిరసన

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు పిలుపు మేరకు ఈనెల 10న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. నెహ్రూ నగర్ రైల్వే గేటు వద్ద, వెంకటాద్రి పేట, డొంకరోడ్డు, శివనాగరాజు కాలనీ, ఎన్టిఆర్ కాలనీల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపినీ చేశారు. సంఘం తూర్పు నగర కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, ఇసుక అందుబాటులోకి తేవాలని, పెండింగ్ క్లైమ్స్ పరిష్కరించాలని కోరుతూ జరిగే ధర్నాలో నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విమల్కుమార్, సారధి, వాసు, రాజు, ప్రేమానందం, శివయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే భాష్యం స్కూల్ ఆటో డ్రైవర్ల గ్రూప్ సమావేశంలో సిఐటియు నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 106(1)(2) అమలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కఠినమైన శిక్షలు విధిస్తూ భారతీయ న్యాయసంహితలో 2023లో సవరణలు చేశారన్నారు. అలాగే డ్రైవర్లపై అధిక పెనాల్టీలు మోపుతూ తెచ్చిన జిఒ 21 రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్.మస్తాన్వలి, నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాలరావు

మాట్లాడుతున్న దీవెనరావు

20న రోప్ స్కిప్పింగ్ జిల్లా జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

రోప్ స్కిప్పింగ్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక కోసం ఈనెల 20న స్థానిక గోరంట్లలోని నెక్స్ట్జెన్ ఇం టర్నేషనల్ స్కూలు క్రీడామైదానంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-8, 10, 12, 14, 17, 19 విభాగాలలో బాల బాలికలకు ఈ ఎంపికలు ఉదయం 9 గంటలకు నిర్వహిస్తామన్నారు. ఈ ఎంపికలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసి, ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు పంపనున్నట్లు తెలి పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్తోపాటు, ప్రవేశ రుసుం చెల్లించి నేరుగా హాజరు కావచ్చన్నారు. ఇతర సమాచారం కోసం 63048 81562, 8247565411 9391773660 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో రేపు జాబ్మేళా

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 10వ తేదీన జాబ్మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. బాష్యం కాలేజి, జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్, టెక్ బియం, స్కిల్స్రాఫ్ట్ కంపెనీలు ఈ జాబ్మేళాకు హాజరవుతాయని, కావున ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ, పి.జి, ఎంఎస్సి చదివిన 18-35 సంవత్సరాలు కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఆసక్తి ఉన్న వారు బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్, ఆధార్ నకలు, పాస్పోర్ట్ ఫోటోతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 98668 22697, 879079076 నంబర్లలో సంప్రదిం చాలన్నారు.

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవాలకు నిర్మల ఫార్మసీ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో ఆగస్టు 15 2024న జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్మల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి తెలియజేశారు. రాష్ట్రం నుండి ఎన్ఎస్ఎస్ విభాగంలో 20 మందిలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున నిర్మల ఫార్మసీ కళాశాల బిఫార్మసీ విద్యార్థులు బొర్రా దివ్యశ్రీ, ఫార్మా డీ చదువుతున్న ఎస్ రేవంత్ సాయి ఎంపిక కావటం అభినందనీయమన్నారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి నిర్మల జ్యోతి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ రేఖా నరేష్ బాబు, కోఆర్డినేటర్ ఆర్ నరసింహ నాయక్ తదితరులు అభినందించారు.

నేటి నుండి కెఎల్యులో గణిత విభాగ అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో మంగళవారం నుండి ఐదు రోజుల పాటు నాలుగవ అంతర్జాతీయ గణిత విభాగ సదస్సును నిర్వహిస్తున్నట్లు కెఎల్ యూనివర్శిటీ గణిత విభాగాధిపతి మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బి.వి.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ ఎన్ ఐటి తిరుచురాపల్లి నుండి డాక్టర్ వి.లక్ష్మణ గోమతి నయగమ్, గౌరవ అతిథిగా కేరళ విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ జి.సురేష్ సింగ్ లు హాజరయి అడ్వాన్స్ డ్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటేషనల్ ఇంజనీరింగ్ మాథమెటిక్స్ అనే అంశం పైన ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ సభకు వర్శిటీ ప్రొఫెసర్ ఛాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు గణిత పరిశోధనల పైన విశ్లేషణాత్మక ప్రసంగాన్ని అందిస్తారని అన్నారు. ఆయా దేశాల నుండి, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్శిటీలు, ఐఐటి, ఎన్ఐటిల నుండి పరిశోధకులు, అధ్యాపకులు వచ్చి పలు రకాల పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం రేపు స్కీమ్ వర్కర్ల ప్రదర్శనలు

సత్తెనపల్లిలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి పట్టణంలో బుధవారం ప్రదర్శనలో అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక సిడిపిఓ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డా అంగన్వాడీలకు పెంచుతామన్న వేతనాలు ఇంతవరకు పెంచలేదన్నారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఆ వాగ్దానం నెరవేర్చలేదని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీని అమలు చేయలేదన్నారు. 42 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ఉద్యోగాలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడం వంటి రాజకీయ వేధింపులను మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు కె.సుజాత, ఎం.అహల్య, సత్తెనపల్లి పట్టణ సెక్టార్ లీడర్ జ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడి డిమాండ్స్ డే సందర్భంగా గురజాల ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అంగన్వాడీ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు నాయకులు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిబ్బందికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడిలు గతంలో 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆశ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ చార్జీలు, వేతనాలు పెంచాలన్నారు. ఈ అంశాలపై చేపట్టే ధర్నాలో స్కీమ్ వర్కర్లు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో అంగన్వాడీలు రమాదేవి, శ్రీదేవి ఉన్నారు.

పిడుగురాళ్లలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను వ్యవసాయ శాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. సోర్స్ సర్టిఫికెట్ లేని రూ.6,58,740 విలువైన స్టాక్ అమ్మకాలు నిలిపివేశారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎడిఎ బి.వెంకటేశ్వర్లు, బి.శ్రీకృష్ణదేవరాయలు, విజిలెన్స్ ఎస్పై డి.రవికుమార్, వ్యవసాయ అధికారులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నాదెండ్లలోని ఎంపియుపి పాఠశాలలో బాల బాలికలకు హక్కులపై అవగాహన కల్పించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎం.జోజమ్మ, కె.వెంకటరమణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల వాటిల్లే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చెప్పారు.

ప్రజాశక్తి - వినుకొండ

నరగాయపాలెం సెక్టార్ పరిధిలోని ఉప్పరపాలెంలో మిషన్ శక్తి బేటి బచావో- బేటి పడావోలో భాగంగా సోమవారం బాల్య వివాహాల నిషేధ చట్టం-2016పై అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు, 21 ఏళ్లలోపు మగ పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని చెప్పారు. అనంతరం తల్లులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ ఎం.నాగరాజుకుమారి, హెచ్‌ఎం బి.ఎలమందరావు, అంగన్వాడీ టీచర్స్ టి.సుజాత, కె.ఆరోగ్యం, ఎఎన్‌ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని గణపవరం అంబేద్కర్ నగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేశారు. అద్దె గదిలో ఏర్పాటు చేసిన హాలను స్థానిక పెద్దలు డి.కొండయ్య, గురునాథం, బి.రాజేశ్వరావు, కె.కోటేశ్వరరావు, ఎ.థామస్ సోమవారం ప్రారంభించారు. యువత విజ్ఞానాభివృద్ధి కోసం ఈ కమ్యూనిటీ హాలును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు ఈ హాలును నిర్వహిస్తామని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు కె.ఓబయ్య, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిద్ధాంతం కోసం కడవరకు పోరాడిన నాయకులు

రావూరి సీతారామయ, ఓరుగంటి పాములయ్య, గన్నవరపు చెల్లయ్యకు సిపిఎం ఘన నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల కోసం నిజాయితీతో, కడవరకు రావూరి సీతారామయ, ఓరుగంటి పాములయ్య, గన్నవరపు చెల్లయ్య పోడారాని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఫణిదంలో సిపిఎం నాయకులు సీతారామయ్య, పాములయ్య, చెల్లయ్య వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. రావూరి సీతారామయ్య స్తూపం వద్ద సభకు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించారు. విజయకుమార్ మాట్లాడుతూ తన చుట్టూ ఉన్న వారి అభ్యున్నతి కోరుకోని సమాజం మార్పు కోసం నిలవటం మాటల్లో చెప్పేంత తేలికైన విషయం కాదన్నారు. వ్యవసాయ కార్మిక, రైతు సంఘం కార్యక్రమాల్లో, ఇతర ఉద్యమాల్లో వారు ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని చెప్పారు. శిస్తు రద్దు, రోడ్డు నిర్మాణం పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజలతో మమేకమయ్యారని, పార్టీ నిర్మాణంలో కీలకంగా నిలిచారని తెలిపారు. పేదల కోసం జరిగిన పోరాటాల్లో ముందున్నారన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో సీతారామయ్య, పాములయ్య, చెల్లయ్య ఎర్ర చొక్కాలు వేసుకొని సింహ బాగాన నిలిచేవారని, వారి కుటుంబాలనూ పార్టీవైపు నిలిపారని చెప్పారు. వారి ఆశయాలు సాధనకోసం కృషి చేయడమే వారికి నివాళి అన్నారు. కార్యక్రమంలో సిహెచ్.లక్ష్మీనారాయణ, ఎం.నరసింహారావు, వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, షేక్ హుస్సేన్‌సా, డి.నాగేశ్వరరావు, జై భగత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ స్థలాలను కబ్జాల నుండి విడిపించండి : ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను కబ్జా కోరల నుండి విడిపించాలని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశించారు. పట్టణంలోని క్రిస్టియన్‌పాలెం, ఇస్లాంపేటలో కబ్జాకు గురైన స్థలాలను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. వైసిపి పాలనలో ఆక్రమణలు, కబ్జాలు తప్ప అభివృద్ధి ఏ మాత్రమూ జరగలేదని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరి ఆక్రమణలో ఉన్నా ఉపేక్షించబోమని చెప్పారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను తక్షణమే స్వాధీనంలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇదిలా ఉండగా వివిధ సమస్యల పరిష్కారం కోసం సోమవారం 'మీకోసం' కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అరవిందబాబు ప్రారంభించారు.

ఉచిత ఇసుక పాలసీపై కార్మికుల హర్షం

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును భవన నిర్మాణ కార్మికులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ తాజా చర్యతో నిర్మాణ రంగానికి పూర్వవైభవం వస్తుందన్నారు. నిర్మాణ రంగంలో ప్రధానమైన ఇసుకను ఉచితం చేయడం వల్ల కూలీలకు రేట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం కార్మిక సంక్షేమం బోర్డు నిధులు పక్కదారి పట్టించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని, సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు నిధులు చెల్లింపులూ లేవని తెలిపారు. నియోజకవర్గంలో అధిక శాతం కార్మికులు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కార్మిక సంక్షేమ బోర్డు నుండి అందాల్సిన ప్రయోజనాలను అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. నియోజకవర్గంలోని ఇల్లు లేని ప్రతి పేద కార్మికుడికి నివాస స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపడతామన్నారు.

మాచర్లలో చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

కార్యక్రమంలో నాయకులు ఎస్.సైదా, బి.శ్రీను, ఎం.మస్తాన్, మీరావలి, జి.ఎల్లమంద పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉచిత ఇసుక పాలసీ ప్రవేశ పెట్టడం గొప్ప నిర్ణయమని, తద్వారా పేదలకు ఇసుక అందుబాటులో ఉంటుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే టిడిపి విధానమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాని నడిపించిందని, ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్ల పైగా కొల్లగొట్టిందని ఆరోపించారు. వైసిపి నేతలు దోచుకున్నారన్నారు. గతంలో పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఖర్చయితే అందులో ఇసుక కొనడానికే రూ.3 లక్షల వరకు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. గతంలో గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారన్నారు. జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం రూ.800 కోట్లు మినహాయించి ప్రజా ధనాన్ని దారాదత్తం చేశారన్నారు. వైసిపి నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చని చెప్పారు. ఇదిలా ఉండగా ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఉచిత ఇసుక పాలసీ అమలు సందర్భంగా మాచర్ల పట్టణ తాపి వర్కర్లు, యూనియన్లు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే బ్రహారెడ్డి చిత్రపటానికి టిడిపి శ్రేణులు పాలాభిషేకం చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, ఎస్.డి.బాషా మేస్త్రి, బి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, వి.అప్పారావు, బి.వెంకన్నబాబు, ఎం.చిన్న చక్రయ్య, బి.చిన్నశేషు, యు.ఆంజనేయులు, యు.దుర్గారావు పాల్గొన్నారు.

అవయవ దాత ప్రసాద్ కుటుంబ సభ్యులకు పలువురు పరామర్శ

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన మునగపాటి ప్రసాద్ కుటుంబాన్ని మానవతా వేదిక ఆధ్వర్యంలో అనేక మంది ప్రముఖులు సోమవారం కలిసి పరామర్శించారు. అఖిలభారత అవయవ దాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు గూడూరు సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ మునగపాటి ప్రసాద్ మన నుండి భౌతికంగా దూరమైన 6 గురు ప్రాణాలు నిలిపి సజీవంగా ఉన్నారని ఇది సమాజంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారి భర్తను కోల్పోయి ప్రసాద్ భార్య సంధ్యారాణి విషాదంతో ఉన్నప్పటికీ అవయవదానానికి అంగీకరించి ముందుకు రావడం ఆమె మాతృహృదయానికి నిదర్శనం అన్నారు. మునగపాటి ప్రసాద్ కుటుంబానికి ఉపాధి కల్పించే వరకూ ఇద్దరు పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను స్కాలర్ షిప్స్ రూపంలో సావిత్రిబాయి పూలే ట్రస్ట్ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కుటుంబానికి ఆసరాగా ప్రభుత్వ శాఖలో అవుట్ సోర్స్ ఉద్యోగం ఇమ్మని ప్రభుత్వాన్ని కోరతామని అన్నారు. అవయవదానం చేస్తున్నటువంటి వ్యక్తుల అంత్యక్రియలు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించాలని

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ ఉన్నత విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌ను కలిసి కోరనన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు, మంగళగిరి బుద్ధ విహార వ్యవస్థాపకులు రేకా కృష్ణార్జున రావు, మంగళగిరి సాహితీ కళా వేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, ఆంధ్రనాటక కళాసమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు , నిర్మలా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పాముల రెడ్డి,పిరమిడ్ ధ్యాన కార్యదర్శి ఆకురాతి శంకరరావు, యునెస్కో ఆర్గనైజేషన్ ప్రతినిధి రామనాథం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు, స్టేషనరీ పంపిణీ చేసిన సర్పంచ్

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాల పంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ బాణావత్ ఖుషిభాయ్ ఆధ్వర్యంలో సోమవారం యూనిఫామ్ మరియు స్టేషనరీ అందజేశారు. ఒక్కొక్కరికి రెండు జతల బట్టలతో పాటు సబ్బులు కొబ్బరి నూనె తదితర వస్తువులు అందజేశారు. ఎంపీడీవో బి భార్గవి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్డి శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి ఎం శరత్ నాయకులు బాణావతి వెంకటేశ్వర నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

వంద మంది మహిళలకు టిడిపి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సోమవారం మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 58వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశా బాల, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దే దిశగా రోటరీ సేవలు కొనసాగించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఆదివారం గౌతమ్ గ్రాండ్ హోటల్లో జరిగిన రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గున్నారు. తొలుత కొత్తగా ఎన్నుకోబడిన రోటరీ నూతన అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శి డి మురళి కష్ణ, కోశాధికారి రమేష్ కుమార్ బన్నాలి చేత రోటరీ పిడిజి అన్నే రత్న ప్రభాకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పర్యావరణాన్ని రక్షించేలా మొక్కలు నాటాలని కోరారు. చిన్నారులకు ఆటలకు కావాల్సిన పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పిడిజి అన్నే రత్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు సేవలు చేసేందుకు రోటరీ క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. రోటరీ ఆధ్వర్యంలో 20 తోపుడు బళ్ళు వితరణ చేయడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందించే క్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ముందుంటారని తెలియజేసారు. కార్యక్రమంలో రొటేరియన్ ఈదర పూర్ణచంద్, కన్నెగంటి మురళీ కృష్ణ, గుత్తా వెంకట రత్నం, డాక్టర్ డి రవీంద్రనాథ్, ఉపేంద్ర, జివి నారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు పాల్గున్నారు.

విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను కొనసాగించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతియేటా తెనాలి డివిజన్ విద్యుత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన విద్యుత్ వినియోగదారుల సమావేశం కొనసాగించాలని కోరుతూ ది తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం సమర్పించారు. వినియోగదారుల సమస్యలను ఎఈ లు సమక్షంలో నమోదు చేసి సమస్యలు మినిట్స్ బుక్‌లో నమోదుచేసి తక్షణమే సమస్య పరిష్కారం అయ్యేవని సంఘం అధ్యక్షులు దర్శి కోటేశ్వరరావు అన్నారు. ఏపీడీసీఎల్ తెనాలి విద్యుత్ శాఖ ఈఈ కలుగచేసుకుని విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదికను పునఃప్రారంభం చేయాలని రావూరి శివశంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, సోమయ్య శాస్త్రి, వాకా పేరి రెడ్డి, కె సత్యన్నారాయణ, సతీష్ తదితరులు డిప్యూటీ తహసీల్దార్ జయజయరావుకు విన్నవించారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75 జయంతి వేడుకలు సోమవారం గుంటూరు, పల్నాడు జిల్లాలో వైసిపి శ్రేణులు, నాయకులు ఘనంగా నిర్వహించారు.

గుంటూరు జిల్లాలో గుంటూరులో వేర్వేరు ప్రాంతాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసిపికి చెందిన మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వేడుకల్లోపాల్గొన్నారు. గుజ్జనగుండ్లలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నివాసంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించారు. అలాగే మాజీ మంత్రి విడదల రజని స్తంభాల గరువు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పలుచోట్ల ఆమె అన్నదానం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసిపి నాయకురాలు నూరి ఫాతిమా ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఫోటోలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మంగళగిరిలో కొత్త బాస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి తదితరులు నివాళులర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తాడేపల్లిలో వైఎస్ జయంతిని వైసిపి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి దొంతిరెడ్డి వేమారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేలు ప్రసంగించారు. పొన్నూరులో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అంబటి మురళీకృష్ణ నివాళులర్పించారు. అనంతరం పొన్నూరు పట్టణం 12వ వార్డులో,అంబేద్కర్ సెంటర్,, కూరగాయల మార్కెట్ సెంటర్లో, పొన్నూరు మండలం వల్లభ రావుపాలెం, మామిళ్ళపల్లి గ్రామాలలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. తుళ్లూరు మండలంలో రాజధాని గ్రామాల్లో తుళ్లూరు, లింగాయ పాలెం తదితర గ్రామాల్లో రాజశేఖర రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైఎస్‌జయంతి వేడుకల్లో నూరిఫాతిమా

నరసరావుపేట వైసిపి కార్యాలయంలో వైఎస్‌ఆర్ జయంతి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కేక్‌ను కట్ చేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు వైసిపి శ్రేణులు పూలమాలలేశారు. మాచర్లలో బస్‌స్టాండ్ సెంటర్‌లోని విగ్రహానికి వైసిపి శ్రేణులు పూలమాలలేసి నివాళులర్పించారు.. ఆ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మేరాజోత్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలను వైఎస్ ఆర్ అమలు చేశారని, అదేబాటలో జగన్ నడిచారని చెప్పారు. యడ్లపాడుమండలంలో సొలస గ్రామంలో రాజశేఖరెడ్డి విగ్రహానికి మాజీ ఎంపిపి బాలచంద్రరెడ్డి తదితరులు నివాళులర్పించారు. వినుకొండ వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్‌చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్‌చేశారు. పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు, మార్కాపురం రోడ్లలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్‌ఆర్కే దక్కుతుందన్నారు. సత్తెనపల్లి వైసిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ ఎన్.రాజానారాయణ మాట్లాడారు. పిడుగురాళ్లలో వైఎస్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజుపాలెం మండలం కొండమోడు సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలలేశారు. పిడుగురాళ్లలోని అంజిరెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలేసి అన్నదానం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : లోకేష్

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ హామీనిచ్చారు. సోమవారం ఉండవల్లి మంత్రి నివాసంలో జరిగిన ప్రజాదర్బార్‌లో పెద్దఎత్తున అర్జీలతో తరలివచ్చిన వారికి లోకేష్ హామీనిచ్చారు. మంగళగిరికి చెందిన యు. వీరాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న తమకు మార్తెకు వికలాంగ పింఛను మంజూరు చేయాలని కోరారు. మంగళగిరికి చెందిన కృష్ణప్రసాద్ వైద్య ఖర్చుల కోసం సాయం అందించాలని కోరారు.

క్షతగ్రాతులకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి

జగ్గయ్యపేట అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గాయపడి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందుతుందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ప్రమాదంలో మృతిచెందిన వెంకటేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. బాధితులకు నష్టపరిహారంపై సిఎం నిర్ణయిస్తారని తెలిపారు.

నిర్మాణ కార్మికులకు కార్డులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు అందరికీ సంక్షేమ కార్డులు పంపిణీ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం తాడేపల్లి కార్యదర్శి కోట బాబూరావు కోరారు. పట్టణంలోని సుందర్యనగర్ బత్తుల రాజు భవన్‌లో సోమవారం కార్మిక సంఘం పట్టణ సమావేశం నిర్వహించారు. ఇసుక మంగళగిరి నియోకజవర్గంలో అన్ని రీచ్‌లలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో దారి మళ్లిన సంక్షేమ బోర్డు నిధులను వెనక్కు రప్పించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిహెచ్.భుజంగరావు, చంద్రశేఖర్, అమరయ్య, సుధాకర్, తిరుపతి, శివ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంజలి ఘటిస్తున్న చంద్రయ్య కుటుంభ సభ్యులు

ఘనంగా కత్తి చంద్రయ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ఉమ్మడి గుంటూరు జిల్లా 132వ కలెక్టరుగా విధులు నిర్వహించిన చంద్రయ్య జయంతి వేడుకలు తెనాలి ఐతానగర్ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ సెంట్రల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. దళిత నాయకులు అత్తోట శరత్ బాబు, మట్లపూడి రాజేశ్వరరావు, ఆళ్ళమూడి ప్రభాకర రావు తొలుత చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. చంద్రయ్య 1972-73 సంవత్సరంలో గుంటూరు జిల్లా కలెక్టరుగా పని చేశారని వక్తలు తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి పట్టాలు ఇచ్చిన కలెక్టర్ గా పేరుగాంచారని పేర్కొన్నారు. ఆయన పేరిటా చంద్రయ్య నగర్ కాలనీలు కూడా వెలసాయని తెలిపారు. దళితులలో మొదటితరం ఐఎఎస్ అధికారిగా, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన కత్తి రత్నప్రభ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన కత్తి ప్రదీప్ చంద్ర చంద్రయ్య బిడ్డలే అన్నారు. కార్యక్రమంలో గుడిపూడి కిరణ్, దోనేపూడి అనిల్ బాబు, గాదెలవర్తి రాణి రత్నప్రభ, ఆళ్ళమూడి అమర్ చంద్ర, ఆళ్ళమూడి మౌనిక చంద్ర పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు సమస్యల వెల్లువ

204 అర్జీలు స్వీకరణ - సమస్యలను సత్వరమే పరిష్కరించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ , ఇతర విభాగాల అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు.సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిర ంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, ఎం. గంగరాజు, డిఆర్‌ఓ పెద్దిరోజా, ఆర్డీఓ పి.శ్రీఖర్, పిడి డ్వామా పి.ఉమా దేవి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 204 అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటి సిఈఓ మోహన్ రావు, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్ , వేణుగోపాల్ , డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మీ , ఎస్.ఈ పంచాయితీ రాజ్ జి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్ ఎత్తిపోతల పథకం ఆగిపోయిన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఎపి రైతు సంఘం నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. ప్రకాశం బ్యారేజి నుండి బకింగ్ హామ్ కాల్వ ద్వారా కృష్ణా, పశ్చిమ డెల్టాకు సాగునీరు వస్తుందన్నారు. బకింగ్‌హామ్ కాల్వ ద్వారానే పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌కూ నీరు వెళుతుందన్నారు. ఈ హైలెవల్ ఛానల్ బకింగ్ హామ్ కాల్వ కన్నా ఎత్తులో ఉండటం వల్ల కెనాల్‌లో ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే హైలెవల్ ఛానల్‌లోకి నీరు వస్తుందన్నారు. కెనాల్‌లో నీటి ప్రవాహం 2500 క్యూసెక్కుల కంటే తక్కువగా ఉన్నప్పుడు నీరు సరిగ్గా అందదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి 2017లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారని, రూ.9 కోట్లతో పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేశారన్నారు. పథకానికి అవసరమైన మోటారు పంపులు వచ్చాయని, వీటిని అమర్చాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవటంతో గత 6 సంవత్సరాలుగా పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి పనులు పూర్తి చేసి, 5 మండలాల్లోని 26వేల ఎకరాలకు సాగునీరు అందించాలని కోరారు.

సూర్యనారాయణపై అక్రమ కేసులు ఎత్తివేయాలి..

గత ప్రభుత్వంలో ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణపై బనాయించిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని ఏపీజిఈఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా కోరారు.సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. తొలుత నగరం పాలెం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సూర్యనారాయణపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గ్రీవెన్స్‌లో డిఆర్‌ఒ పెద్దిరోజాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, సహ అధ్యక్షులు హుస్సేన్‌ఖాన్, మహేష్ బాబు, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్రా దేవి, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా పెన్షనర్ల విభాగం అధ్యక్షులు కేశవరెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు ఇప్పించాలి..

ధాన్యం కొనుగోలు డబ్బులు ఇప్పించాలని కోరుతూ అమృతలూరు మండలం, ప్యాపర్రుకు చెందిన కావూరి శ్రీనివాసరావు కోరారు. 2021లో వడ్రాణం ప్రసాద్‌కు తనతోపాటు 8 మంది రైతులం 760 బస్తాల ధాన్యం విక్రయించామన్నారు. వాటి విలువ రూ.10 లక్షలు ఉంటుందన్నారు. కోవిడ్ సమయంలో ప్రసాద్ మరణించాడన్నారు. దీంతో అప్పటి ఎంఆర్‌ఒ ధాన్యం డబ్బును 8 మందికి పంచుతానని చెప్పారని, చివరికి ఈ పంచాయితీ పొన్నూరు ఎమ్మెల్యే వద్దకు వెళ్లిందన్నారు. అయితే తమ ధాన్యం డబ్బులను తమకు పంచకుండా వేరే వారికి పంచారని, దీంతో తమకు అన్యాయం జరిగిందని తెలిపారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

కుల ధ్రువపత్రాన్ని తప్పుగా ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

తప్పుడు ధృవపత్రం జారీ చేసిన పెదకాకాని తహశీల్దారు ఎంఆర్‌ఒ యం.రత్నం, విఆర్‌ఒ మహేష్, తప్పుడు ఫిర్యాదు చేసిన మేరిగ పెద్దసుబ్బారావుపై చర్యలు తీసుకోవాలని తక్కెళ్ళపాడుకు చెందిన అయినంపూడి లింగయ్య, మోపర్తి వేణుకుమార్, మాచవరపు మల్లిఖార్జునరావు, బి.లక్ష్మణరావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. మేరిగ పెద్ద సుబ్బారావు తక్కెళ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రహరీగోడ పంచాయతీ బజారును ఆక్రమించి నిర్మించారని, దీనిపై తాము గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, సుబ్బారావు తమపై అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. అయితే సుబ్బారావు ఎస్సీ కాదని, బిసి అని తెలిపారు. 1995 నుండి 2000 సంవత్సరం వరకూ తక్కెళ్లపాడు గ్రామం బిసి రిజర్వ్ కాగా, ఆ కాలంలో బిసి రిజర్వేషన్‌పై పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందారని తెలిపారు. ఈ విషయంపై ఎంఆర్‌ఒకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కావున అధికారులపై పెద్దసుబ్బారావుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒలింపియాడ్‌లో భాష్యం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

తేజేష్‌ను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

భాష్యం విద్యార్థులు చదువులోనే కాకుండా అంతర్జా తీయ స్థాయి పోటీ పరీక్షల్లో సైతం తమ సత్తా చాటు తున్నారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక మెయిన్ క్యాంపస్‌లో అంతర్జాతీయ స్థాయి ఒలంపి యాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపిన భాష్యం విద్యార్థి తేజేష్ కాకర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లా డుతూ 2023-24 విద్యా సంవత్సరంలో సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో భాష్యం విద్యార్థి తేజేష్ కాకర్ల ఉత్తమ ప్రతిభ కనబరిచాడని, అంతర్జాతీయ స్థాయిలో 146వ ర్యాంకు, జోనల్ లెవల్‌లో 2వ స్థానం పొంది వెండి పతకాన్ని, నగదు బహుమతి గెలుచుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా తేజేష్‌ను రామకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో భాష్యం మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ కృష్ణకిషోర్, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 76 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి అందే ఫిర్యాదులు రీ ఓపెన్ అయితే విభాగాదిపతులే స్వయంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్లో అదనపు కమిషనర్ గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్‌లో మొత్తం 76 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 28, ఇంజినీరింగ్ విభాగం 24, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 8, అకౌంట్స్ విభాగం 3, పరిపాలన విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ శ్యాం సుందర్, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ ఆష, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ